తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం,26.04.2024 పేజీలు : 08




# సత్తా చాటిన ట్రినిటీ

## జెఈఈ - మెయిన్స్ ఫలితాలలో విద్యార్థుల అద్భుత ప్రతిభ

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 25 (జనంసాక్షి) :** గురువారం రోజు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబ రిచి జాతీయ స్థాయిలో ఉత్తమమైన ఫలితాలు తో పాటు ర్యాంకులు సాధించారని ట్రినిటీ కళాశాలల చైర్మన్ ప్రశాం త్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ... విద్యార్థులు శు భాకాంక్షలు తెలిపారు. జె. హానికర్ అత్యుత్తమ ర్యాంక్ 48, డి గణేష్ రావు 485. ఎం.చిత్రాంజలి 532, ఎ.రఘుపతి 789, ఎల్.జస్వంత్ 910, సిహెచ్. శివ 1397. ఎస్. సుమంత్ 1473, బి. వర్షిత రాణి 1626, ఆర్. నిఖిల్ 2279, ఎం. ధనుంజయ్ 2464, సిహెచ్. ఆశిష్ నాయక్ 3113. ఏ. గంగాధర్ 3289. పి. శ్రీజ 4563, జె. కీర్తి 4633, డి. దేవేందర్ 4836, ఎల్. చంద్రపతి 4883, ఎం. హిమబిందు 5210, బి. అక్షిత్ గౌడ్ 5310, బి. సందీప్ 5685. బి. వంశీ కృష్ణ నాయక్ 5964, వి. శ్రీతేజ 6262 ర్యాంకులను సాధించారు. ఈ కార్యక్రమములో ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, ట్రినిటీ కళాశాలల చైర్మన్ ప్రశాంత్ రెడ్డి పాల్గొని ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ చక్కని ప్రణాళికతో, పరీక్షలలో విద్యార్థులు చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు సరిచేస్తూ అభ్యసనం పెంచడం వాళ్ళ స్పీడ్ , అక్యూరేసీ ఇంప్రూవ్ చేస్తూ వేరు వేరు ప్రశ్నలను ఎక్స్‌పోజ్ చేస్తూ సమయపాలన నేర్పించడం ద్వారా ఆబ్జెక్టివ్ పరీక్షలలో ర్యాంకులు సాధించడం మిగతా 2లో..

# కూలిన బతుకులు

ఉపాధి కరువై.. బతుకు భారమై..


## ఇద్దరు నేత కార్మికుల ఆత్మహత్య

### సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఆందోళనకర పరిస్థితులు









**రాజన్న సిరిసిల్ల బ్యూరో (జనంసాక్షి)**
తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన అంకారపు మల్లేశం (60) వస్త్ర పరిశ్రమలో మరమగ్గాలు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. భార్య భారతి బీడీలు చుడుతూ కుటుంబానికి ఆసరాగా ఉంటుంది. ఇటీవల వస్త్ర పరిశ్రమలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో చేతిలో పని లేకుండా పోవడంతో మల్లేశం(60) ఆందోళనతో ఉండే వాడు. గురువారం తంగళ్ళపల్లి శి వారు ప్రాంతంలోని ఓ చింత చెట్టు కు మరమగ్గాల కోసం ఉప యో గించే నైలాన్ తాడుతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డా డు....

**సిరిసిల్ల పద్మనగర్‌లో..**
ఆడిచర్ల సాయి(25) సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో అనుబంధం వార్పిన్ పరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఇటీవల సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలు చోటుచేసుకున్న సంక్షో భాల నేపథ్యంలో పరిశ్రమలోని అ నేక యూనిట్లు మూతపడ్డ విషయం తెలిసిందే. చేతిలో పని లేకపో వడంతో నెల రోజులుగా తీవ్ర మనోవేదనతో బాధపడుతున్న సా యి గురువారం ఇంట్లోని పాత సా మాన్ల షెడ్డులో ఎవరూ లేని సమ యంలో ఉరివేసుకొని బలవన్మ రణానికి పాల్పడ్డాడు. సాయి తండ్రి కైలాసం గత కొంతకాలంగా పక్ష మిగతా 2లో..

**బతుకు కు భరోసానిచ్చిన మరమగ్గాలె బతుకులను బలి తీసుకుంటున్న విషాద పరిణామాలు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తుంది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఒకేరోజు ఇద్దరు కార్మికులు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలు సిరిసిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపుతున్నాయి. గత కొన్ని రోజులుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో సంక్షోభ పరిస్థితులు కిందిస్థాయి కార్మికుల జీవితాలను ఆందోళన గురిచేస్తూ బతుకు భరోసా లేకుండా చేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది......**



ప్రయాణ అవస్థలకు

# 'దారి' చూపండి

- కాంట్రాక్టర్ అసమర్థతతో ప్రజలకు తిప్పలు
- ప్రమాదాలకు నిలయంగా మారుతున్న సుల్తానాబాద్-గట్టేపల్లి రోడ్డు
- చోద్యం చూస్తున్న అధికారులు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** కాంట్రాక్టర్ అసమర్థతతో ఆ రోడ్డు నిర్మాణం ఆగి పోవడంతో ప్రయాణికులు వాహనదారులు ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. వివరాల్లోకి వెళితే సుల్తానాబాద్ నుండి గట్టేపల్లి వరకు రోడ్డు వెడల్పు చేస్తూ నూతన రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయి. కానీ ఆ కాంట్రాక్టర్ అస మర్థత నిర్లక్ష్యంతో రోడ్డును ఇరువైపులా చదును చేసి కంకర వేసి దాదాపు రెండు నెలలు గడుస్తున్న మిగతా 2లో..

# ప్రామిసరీ నోటు వ్యక్తిని కాదు

**మాట తప్పను.. మడమ తిప్పను**
**కెసిఆర్ ఆదేశాల మేరకే నిజామాబాద్ అభ్యర్థిగా నిలబడ్డా..**
**కాంగ్రెస్,బిజెపి మాయ మాటలు నమ్మొద్దు:బాజిరెడ్డి గోవర్ధన్**



**ఆర్మూర్,ఏప్రిల్ 25 (జనంసాక్షి):** మోడీ పేరుతో బిజెపి అభ్యర్థి అరవింద్, మాయ మాటలు చెబుతూ కాంగ్రెస్ ప్రజలను మోసగిస్తుందని,ప్రజలకు పని చేసే నాయకుడిని, సమర్థవంతమైన నా యకత్వాన్ని గెలిపించే బాధ్యత ప్రజల దేనని నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని తిరుమల గార్డెన్ లో ఆర్మూర్ నియోజకవర్గ ముఖ్య నా యకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో హాజరై ఆయన ప్రసంగించారు. బిఆర్ఎస్ పార్టీ అధినా యకుడు కెసిఆర్ ఆదేశాల మేరకు నిజా మాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో నిలబడ్డానని అన్నారు. ఎంపీగా గెలిచిన అరవింద్ పసుపు బోర్డు హామీతో ప్రజల తిరుగుబాటుతో గ్రామాల్లో తిరగ నివ్వని ఎంపీగా పేరు దక్కిందన్నారు. కాంగ్రెస్ నుండి ఎమ్మెల్సీగా గెలిచిన తాడిపత్రి జీవన్ రెడ్డి ఏ ప్రాంతంలో తిరిగి నిరుద్యోగులకు బాసటగా నిలి చారో సమాధానం చెప్పాలన్నారు. ప్రా మిసరీ నోటు ఇచ్చి పనిచేయని వ్యక్తిని కాదని,మాటిస్తే తప్పని వ్యక్తినని ఉద్ఘాటించారు.కెసిఆర్ నాయకత్వంలోనే రైతులకు,అన్ని సబ్బండ వర్గాలకు సరైన న్యాయం జరిగిందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గాన్ని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ ప్రజాప్రతి నిధులను వేధించే అధికారులను వదిలి పెట్టమని, బిఆర్ఎస్ సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించ కుండా ఇబ్బందులు పెట్టడం సరైనది కాదని జీవన్ రెడ్డి అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధైర్య పడద్దని చెప్పారు.ఈ ఎన్నికల్లో కార్యకర్తలు ఇం టింటికీ వెళ్లి కేంద్రంలో బీజేపీ, రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించి బిఆర్ఎస్ ఎంపీ మిగతా 2లో..



# పరిమితులు నిల్.. నిర్మాణం ఫుల్


### అనుమతులు లేని మూడంతస్తుల భవన నిర్మాణం

**ఆర్మూర్, ఏప్రిల్ 25(జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డులో మున్సిపాలిటీ చట్టం ప్రకారం ఎలాంటి అను మతులు లేకుండానే రెండంతస్తుల భవన నిర్మా ణం కొనసాగుతుంది.సైదాబాద్ కాలనీలోని క్రైస్త వుల స్మశాన వాటిక పక్కన భవన నిర్మాణ పను లు త్వరితగతిన కొనసాగుతున్న మున్సిపల్ అధి కారులు పట్టించుకోవడం లేదు. మున్సిపాలిటీ నిబంధనలు ఏమాత్రం పాటించకుండా, పర్మిషన్ లేకుండానే గతేడాది నుండి నిర్మాణం కొనసా గుతూనే ఉంది. ఇట్టి అక్రమ భవన నిర్మాణానికి మిగతా 2లో..

# ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ బలపరిచాడంటే.. గడ్డం వంశీకృష్ణ గెలుపొందినట్లే..

### పట్టువదలని విక్రమార్కుడు మక్కన్‌సింగ్ రాజ్‌ఠాగూర్:గడ్డం వివేక్..

**గోదావరిఖని, ఏప్రిల్ 25, (జనంసాక్షి) :** రాష్ట్రంలో టీఆర్ఎస్‌ను బొందపెట్టినట్టు దేశంలో బిజెపిని బొంద పెట్టే సమయం ఆసన్నమైందని శాసనసభ్యులు రాజ్‌ఠాగూర్ మక్కాన్‌సింగ్ అన్నారు.రైతు కుటుంబాలు సంతోషంగా ఉండాలి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని నమ్మిన ప్రజలు, ప్రతి పౌరుడు భారత రాజ్యాంగ ప్రకారం తన ఓటుని వినియోగించుకొని తన హక్కును సాధించుకున్న రోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు ప్రజల మీద విశ్వాసంతో నమ్మకమైన పార్టీ అని కొన్ని పథకాలు అమలు చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని,మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. పాలకుర్తి మండలం బసంత్‌నగర్ ఓ ఫంక్షన్ హాలులో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో జరిగిన పెద్దపెల్లి పార్లమెంటు అభ్యర్థి సన్నాహక సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు



స్థానం అంటే గడ్డం వారి అడ్డ అని దివంగత నాయకులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి రాజకీయ వారసులు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణను నన్ను ఏ విధంగానైతే మీ కుటుంబ సభ్యులుగా భావించి రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించారో, అదే విధంగా పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ బలపరిచిన పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను దేశంలోనే రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా గడ్డం వివేక్ కోరారు. నిరంతరం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం అనుక్షణం పరితపించే వ్యక్తి మన నాయకులు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్‌ఠాకూర్ అని, ఆయన గెలుపొందింది మొదలు అటు అసెంబ్లీలోనే కాకుండా మంత్రివర్గ సభ్యులను, మంత్రివర్యులను, ముఖ్యమంత్రిని తదితర సంబంధిత అధికారులను రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం పలుమార్లు పవర్ ప్లాంట్ గురించి అడిగిందే..అడిగి మమ్మల్ని పట్టువదలని విక్రమార్కుడి లాగా నిరంతరం కార్యసాధన కోసమే కృషి చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్‌ఠాకూర్ అని,అలాంటి నాయకుడు ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను బలపరిచిందంటే ఆయన విజయం దాదాపు ఖరారు అయినట్టేనన్నారు.



## పని వేళలు మార్చండి

### ప్రాజెక్టు మేనేజర్‌కు వినతి పత్రం ఇచ్చిన ఏఐటీయూసీ..

**గోదావరిఖని, ఏప్రిల్ 25, (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-వన్ ఏరియాలోని జిడికే ఓసీపీ-5లో పనిచేస్తున్న కార్మికులకు షిఫ్ట్ వేళలు మార్చాలని, ప్రాజెక్టు లో కార్మికులు ఎదుర్కొం టున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఓసిపి -5 ప్రాజెక్టు మేనేజర్ అనిల్ గాబలెకు గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగిందని ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్ పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత వల్ల కార్మికులు డ్యూటీలు సరిగా చేయలేకపోతున్నారని , వారికి షిఫ్ట్ వేళలు మార్చాలని ఆయన యాజమాన్యం ను కోరారు. మొదటి షిఫ్ట్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, రెండవ షిఫ్ట్ సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు మార్చాలని, ఓసిపి-5లో ప్రస్తుతం ఉన్న కూలర్ లు సరిపోవడం లేదని , కనుక ఇంకా కొన్ని కూలర్ లు ఏర్పాటు చేయాలని, బేస్ వర్క్ షాప్‌లో ఓపెన్ షెడ్లు లేకపోవడం వల్ల కార్మికులు పని చేయుటకు ఇబ్బందులకు గురవుతున్నారని, కనుక ఓపెన్ షెడ్లు నిర్మించాలని ఆయన కోరారు. అదేవిధంగా బేస్ వర్క్ షాప్ లో ప్రస్తుతం ఉన్న ఓపెన్ షెడ్డు కు సీలింగ్ లేక పోవడం వల్ల, ఎండ తీవ్రత వల్ల కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని , కనుక ఇట్టి షెడ్డు కు సీలింగ్ లేదా తుంగ ను వెంటనే వేయించగలరని, బేస్ వర్క్ షాప్ లో ప్లేడేలను పాత పద్ధతిలో కొనసాగించాలని, బేస్ వర్క్ షాప్ లో టాయిలెట్స్ లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు, కనుక టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని మెమోరాండం ద్వారా కోరడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బొగ సతీష్‌బాబు, గండి ప్రసాద్, చందా తిరుపతి, చీకటి అంజయ్య, సోమ నర్సయ్య, భక్తి శ్రీనివాస్, ఆవుల సత్యనారాయణ, గోవింద రాజులు, దాసరి సురేష్, రాజేంద్రప్రసాద్ కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికుల కష్టాలు తెలిసిన నాయకుడు 'కొప్పల'..

### మాజీ ఎమ్మెల్యే..పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్..



**గోదావరిఖని, ఏప్రిల్ 25, (జనంసాక్షి) :** సింగరేణి కార్మికుడు బిడ్డగా..సింగరేణి కార్మికుడిగా కార్మికుల కష్టాలు తెలిసిన నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని మాజీ ఎమ్మెల్యే.. పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35, 36 వ డివిజన్ లో మాజీ మంత్రి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మరో సారి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌లో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. సింగరేణికి షాపింగ్ కాంప్లెక్స్ కావాలని స్థానిక ఎమ్మెల్యే ఇక్కడ ఉన్న సింగరేణి క్వాటర్లను తొలగించడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఇండ్లను కూల్చివేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ స్కీములు ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రామగుండంలో మెడికల్ కళాశాల ఏర్పాటు జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.స్థానిక కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెలుకల పెల్లి శ్రీనివాస్, కౌటం బాబు, గురుస్వామి, నరదాసు మారుతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తక్కువ ధరలకు నాణ్యమైన పాలు అందించడమే లక్ష్యం

### జమ్మికుంటలో ఎస్ఆర్‌కె పాల విక్రయ కేంద్రం ప్రారంభించిన సంస్థ అధినేత బండారి మారుతి

జమ్మికుంట(జనంసాక్షి): పట్టణంలో బుధవారం డైరీ పార్లర్ పాల విక్రయ కేంద్రాన్ని ఎస్. ఆర్. కె. డైరీ సంస్థ అధినేత బండారి మారుతి రీజినల్ మేనేజర్ కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ బండారి మారుతి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం





కొరకు దేశావలి గేదెల నుండి సేకరించిన పాలను జమ్మికుంట పట్టణానికి అతి సమీపంలో ఉన్న కోరపల్లి గ్రామంలో అధునాతనమైన యంత్రాలతో నిర్మించిన డైరీ కి తరలించి శ్రేష్టమైన పాలు, పెరుగు, మజ్జిగ ,స్వీట్స్ ఇతర పాల పదార్థములు తయారు చేసి ప్రజలకు సర సమైన దరలకు అందించడమే ఎస్. ఆర్. కె. డైరీ మిల్క్ ప్రాడక్ట్ లక్ష్యం అని అన్నారు. అతిపెద్ద డైరీ ని స్థాపిం చడం జరిగిందని నాణ్యమైన పాల ఉత్పత్తులను తయారుచేసి డైరీ పార్లర్లకు అందిస్తున్నామని తెలిపారు. ఆర్డర్ పై సప్లై చేయబడునని తెలిపారు. నిరుపేద కుటుంబానికి ఆడ కూతురికి పెళ్లి కానుకగా పూస్తే, మట్టెలు ఉచితంగా ఇస్తున్నట్టు పేర్కొన్నారు. అంతకు ముందు ముఖ్య అతిథిగా విచ్చేసిన బండారు మారుతికి ఘనంగా స్వాగ తం పలికారు. అనంతరం శాలువాతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. మాజీ మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎస్. ఆర్. కె. మిల్క్ డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

## కూలిన బతుకులు..

వాతంతో మంచానికే పరిమితం కాగా తల్లి పద్మ ,సోదరుడు ఉన్నా రు. కుటుంబానికి ఆసరా ఉంటాడు అనుకున్నా కొడుకు ప్రాణాలు తీసుకోవడంతో కుటుంబం శోకం లో మునిగిపోయింది. వేరువేరుగా జరిగిన రెండు ఘటనలు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో తీవ్ర విషాదాన్ని నింపాయి. రాష్ట్ర ప్రభుత్వం కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు నాయకులు ముసం రమేష్, కోడం రమణలతో పాటు స్థానికులు కోరుతున్నారు.

## సత్తా చాటిన ట్రినిటీ

సాద్యమైందని తెలియజేసినారు. ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతున్నామని తెలుపుతూ 2012- 2014 విద్యా సంవత్సరంలో చదివిన నందాల సాయి కిరణ్ యుపిఎస్సి లో 27 ర్యాంకు (ఐఏఎస్) సాధించారని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి తల్లి దండ్రులను అధ్యాపకబృందాన్ని అభినందించారు.రానున్న కాలంలో మరింత ఉత్సాహంతో ఉత్తమ ర్యాంకులు సాధించుటకు, వ్యవస్థ అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు.

## అనుమతులు నిల్.. నిర్మాణం ఫుల్

ప్రజా ప్రతినిధుల అండతోనే సజావుగా కొనసాగు తుందని ప్రచారం జరుగుతుంది.ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక చొరవ చూపి అనుమతి లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఈ భవనంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రామిసరీ నోటు వ్యక్తిని కాదు..

అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించే బాధ్యతను తమ భుజాలపై వేసుకోవాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జ్,మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు,బోధన్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆయేషా ఫాతిమా షకీల్,జడ్పి ఛైర్మన్ విఠల్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రయాణ అవస్థలకు 'దారి' చూపండి

రోడ్డు నిర్మాణం నిలిపివేయడంతో నిత్యం రాత్రింబవళ్లు గట్టేపల్లికి వెళ్లే వాహనదారులు ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. రాత్రి వేళల్లో కంకర మీద ప్రయాణం చేయలేక ద్విచక్ర వాహనాలు జారుతూ ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. అయినా కానీ కాంట్రాక్టర్ రోడ్డు పనుల మీద దృష్టి సారించకపోవడమే దీనికి ప్రధాన కారణమని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ రోడ్డు పనులు జరిపించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


## మలేరియా వ్యాధిని తరిమి కొడదామంటూ వైద్య సిబ్బంది భారీ ర్యాలీ డాక్టర్ అనుదీప్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** మలేరియా వ్యాధిని తరిమి కొట్టాలంటే ప్రతి ఒక్కరూ విధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్ సూచించారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బందిచే గర్రెపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి మలేరియా నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనుదీప్ మాట్లాడుతూ దోమతెరలు వాడి దోమల బారి నుండి పరిరక్షించుకోవాలని ఇంటి చుట్టూ నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నీటి తొట్టెలు పరిశుభ్రంగా ఉంచాలని ఇంటి కిటికీలకు జాలీలను ఏర్పాటు చేసుకోవాలని ,పిచ్చి మొక్కలు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు అనుదీప్, శ్రీజ ,ఉదయ , సింధుజ, సంతోష్, పీహెచ్ఎన్ లు సౌందర్య ,రోజా ,భారతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఇసుక క్వారీ అనుమతి రద్దు ఆందోళనకు తాత్కాలిక బ్రేక్

### నిమ్మరసం అందజేసి దీక్ష విరమింప చేసిన నాయకులు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 25(జనంసాక్షి):** మండలంలోని గట్టేపల్లి గ్రామంలో ఇసుక క్వారీల అనుమతులను రద్దు చేయాలంటూ గ్రామానికి చెందిన అఖిలపక్ష కమిటీ నాయకుల ఆధ్వర్యంలో మానేరు పరివాహక వాగు వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 20వ రోజుకు చేరుకోవడంతో, ఎండ తీవ్రత దృష్ట్యా తాత్కాలికంగా విరమింప చేసినట్లు అఖిలపక్ష కమిటీ నేతలు దన్ నాయక్ దామోదర్ రావు ఎంపిటిసి సభ్యులు శీలం శంకర్ మాజీ సర్పంచులు కోడి కనకయ్య నల్లవెల్లి రాజమౌళి గుర్రం శ్రీనివాస్ గౌడ్ రాజారాం తదితరులు తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధుల సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్ ,దుగ్యాల సంతోష్ రావు ,కల్లేపల్లి జానీ చిలుక సతీష్, తదితరులు హాజరై నిమ్మరసం అందజేసి దీక్ష శిబిరాన్ని విరమింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభు త్వం చెక్ డ్యాముల నిర్మాణం లేకున్నా ఉన్నట్లు చూపించి ఇసుక క్వారీల అనుమతులను దొంగ చాటున తీసుకొని మానేరు పరివాహక ప్రాంతాలలో 23 ఇసుక రీచ్లకు అనుమతులు తీసుకొని ఇష్టారాజ్యంగా ఇసుక దోపిడీ చేశారన్నారు. తద్వారా ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం లేకున్నా ఇసుకను అక్రమంగా తరలించారని గుర్తు చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అక్రమ ఇసుక క్వారీలపై ఆందోళన చేపట్టారు. విజయ రమణారావు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా ఇసుక క్వారీల అనుమతులను రద్దు చేయాలంటూ జిల్లా కలెక్టర్కు దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. తాత్కాలికంగా విరమించిన ఇసుక క్వారీ రద్దు ఆందోళన తిరిగి ఇసుక తీస్తే పెద్ద ఎత్తున అడ్డుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గట్టేపల్లి గ్రామానికి చెందిన దాదాపు 100 మంది మహిళలు ,ఎనమల్ల శంకర్ ,సంతోష్ ,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాన్సిరాం స్ఫూర్తితో పనిచేయాలి

### పెద్దపల్లి పార్లమెంటు ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి మంద రమేష్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** కాన్సీరామ్ స్ఫూర్తితో బహుజనులంతా ఎన్నికల్లో ధర్మ సమాజ పార్టీ అభ్యర్థి నైనా తన విజయానికి కృషి చేయాలని ధర్మసమాజ్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మంద రమేష్ సూచించారు. గురువారం పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి సమావేశానికి హాజరైన మంద రమేష్ మాట్లాడుతూ 90 శాతం ఉన్న అట్టడుగు వర్గాల బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ చెప్పుల జోడు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నామినేషన్ల పర్వం చివరి రోజు కావడంతో తాను నామినేషన్ పత్రాలను సమర్పించినట్లు మంద రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కనకం గణేష్, నాయకులు ఆవునూరి సతీష్ ,క్యాదాసి రాజు ,ప్రవీణ్ ,జంగాపల్లి రామస్వామి ,కొర్రల్ల శ్యామ్ ,పంగ మహేష్ ,చిట్యాల శ్రీనివాస్ తో పాటు అవినాష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో మహా చండి యాగం



**రుద్రంగి ఏప్రిల్ 25 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం స్థానిక అయ్యప్ప స్వామి క్షేత్రంలో ఆలయం ప్రతిష్ఠాపన అయి నేటికీ 41 రోజు పూర్తి అయినందున సర్వ దోషములు తొలుగాలని చక్రవర్తుల పురుషోత్తమ చార్యులు మరియు వేద పండితులచే మహా చండి యాగం దాదాపు 50 జంట లతో నిర్వహించడం జరిగినది , అయ్యప్ప స్వాములవారి ప్రత్యేక అభిషేకాలు జరిపించినారని ఆలయ ఛైర్మెన్ చే లుకల తిరుపతి తెలిపారు. అదేవిధముగా రాత్రి పడి మెట్లా పూజ అంగరంగ వైభవంగాజరి పారు.ఈ కార్యక్రమములో భక్తులువడ్ల నారాయణ,అట్టేపెల్లి మల్లేశం ,దొం తిరెడ్డి నారాయణ రెడ్డి,కాసోజీ గణేష్,మంచే రాజేశం,నంద్యాదపు.అంజయ్య,డిష్ రాజు ,,ప్రవీణ్,,రామయ్య,శ్రీనివాస్,హీరోజీ,కే.రాములుతదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్‌లో ఫస్ట్ క్లాస్ సాధించిన విద్యార్థినికి అవార్డు



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రావుల సౌమ్యరెడ్డి ఎంబిబిఎస్‌లో కళాశాలలో ఫస్ట్ క్లాస్ రావడంతో ప్రొఫేసర్, డాక్టర్లు గురువారం అభినందించి అవార్డును అందించారు. ఇష్టంతో, కష్టపడి చదివి నీట్‌లో ర్యాంకు సాధించి మెడికల్ కళాశాలలో సీటు సాధించి గత నాలుగు సంవత్సరాలుగా క్లాస్‌లో ఫస్ట్‌గా నిలుస్తుంది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రావుల గాల్ రెడ్డి వ్యవసాయం చేసుకుంటూ తన కూతురు సౌమ్యరెడ్డి ఎంసెట్, నీటి పరీక్షలు వ్రాయించగా మంచి ర్యాంకు సాధించగా కన్వీనర్ కోటాలో భాగంగా సిద్దిపేట జిల్లా మిట్టపల్లి, సురభి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు వచ్చింది. ఈ సంవత్సరం ఎంబిబిఎస్ చదువు పూర్తి అయ్యి వైద్యురాలిగా ఉత్తీర్ణత సాధించింది. త్వరలో డాక్టర్‌గా పట్టా అందుకోనుంది. ఎల్లారెడ్డిపేట గ్రామంలో మహిళ వైద్యురాలుగా సౌమ్యరెడ్డి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడం మండల ప్రజలు గాల్‌రెడ్డిని, సౌమ్యరెడ్డిని అభినందించారు.

## చంపుతామంటూ బెదిరిస్తున్నారు ఆదుకోండి

### శేరు మమత ఆవేదన



**సుల్తానాబాద్,ఏప్రిల్ 25(జనంసాక్షి):** తన భర్త శే రు రాజేశం, చందా రాకేష్, భాగ్యలక్ష్మి అను ముగ్గురు తనను తన కుటుంబాన్ని చంపుతానని బెదిరింపులకు పాల్పడు తున్నారని, సుల్తానాబాద్ మున్సిపల్ చెరువు రోడ్డుకు చెందిన శే రు మమత ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తన తండ్రి అమి రి శెట్టి తిరుపతి తో కలిసి మాట్లాడుతూ అడవి శ్రీరాంపూర్ కు చెందిన ఇద్దరునా భర్త శే రు రాజేశం కు చెందిన ఆస్తిని భూమిని కాజేయాలని కుట్ర పన్నుతున్నారని తెలిపారు. తన కూతురు వివాహం ఉన్న ఆస్తిపాస్తులు అమ్మి వివాహం చేశానని మమత స్పష్టం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని మమత కోరారు.

## బాపూనగర్ సాయిబాబా ఆలయంలో అన్నదానం

**ఎడపల్లి, ఏప్రిల్ 25 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం బాపూనగర్ సాయిబాబా ఆలయంలో గురువారం కొడాలి రవికుమార్ భార్య కొడాలి సుధ జన్మదిన పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు గ్రామస్తుల అధిక సంఖ్యలో వచ్చి అన్నదానంను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పనులను పరిశీలించిన డిఆర్‌డివో



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్, రాగట్లపల్లి గ్రామ పంచాయతీలల్లో జరుగుతున్న ఉపాధి హామి పథకం పనులను గురువారం డిఆర్‌డివో శేషాద్రి పరిశీలించారు. హరిదాస్‌నగర్ గ్రామంలో ఊటకుంట పూడికతీత పని, రాగట్లపల్లి గ్రామంలో బీడు భూమి అభివృద్ధి పనిని పరిశీలించారు. కూలీలు ఉపాధిహామి పనులను ఎక్కువ మంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలోని అన్ని కుటుంబాలలోని కూలీలు ప్రతిరోజు పనికి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకోవాలని అన్నారు. ఉపాధి హామిలో చేపట్టే పనుల వలన భూగర్భ జలాలు పెరుతాయని తెలిపారు. ఫారంఫౌండ్, చెరువుల పూడికతీత, ఖండిత కందకాలు వంటి పనులు నిర్వహించాలని ఉపాధి హామి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి. సత్తయ్య, ఎపివో నర్సింహులు, ఈసి, టిఏ, పిఎస్, ఎఫ్ఏఎస్, కూలీలు పాల్గొన్నారు.

## పాగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ చేసిన ఎస్ఐ శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్, 25(జనం సాక్షి):** సుల్తానాబాద్ మండలం గర్రేపల్లి గ్రామానికి చెందిన శ్రీకాం త్ సుల్తానాబాద్ నుండి గర్రేపల్లి కి వెళ్తుండగా మార్గమధ్యలో బైక్ అదుపు తప్పి సెల్ ఫోన్ కింద పడిపోగా ఆ తర్వాత కొద్ది దూరం వెళ్లి చూసుకోగా తన ఫోన్ కనిపించలేదు ,దీంతో పోలీసస్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు .సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా గురువారం మొబైల్ ఫోన్‌ను ట్రాక్ చేసి ఎస్ఐ శ్రావణ్ కుమార్ బాధితుడికి సెల్ ఫోన్ ను అప్పగించారు. శ్రీకాంత్ ఎస్సై శ్రావణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల నివేదికలను సకాలంలో సమర్పించాలి

## పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు



**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** లోక్ సభ ఎన్నికల నివేదికలను సకాలంలో సమర్పించాలని, ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణకు అధికారులు సమన్వయంతో పని చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు. గురువారం పెద్దపల్లి పార్లమెంట్ సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లోక్ సభ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా, పోలీస్ పరిశీలకులు మనీష్ చౌదరి, పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా కలెక్టర్ బి.సంతోష్, సహాయ అసెంబ్లీ సెగ్మెంట్ రిటర్నింగ్ అధికారులతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.పార్లమెంట్ సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాలు చేసే కార్యక్రమాల నివేదికలను సకాలంలో సమర్పించాలని అన్నారు. ప్రతి రోజు వార్తా పత్రికలలో ఎన్నికలకు సంబంధించి వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్త వివరాలు, సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, ఎన్నికల తనిఖీలలో చేస్తున్న జప్తు వివరాలు ఎప్పటికప్పుడు సమర్పించాలని అన్నారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ పురోగతికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్క ఓటరుకు ముందస్తుగా ఓటర్ స్లిప్ అందేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్ వివరాలు, వాటిలో ఎన్ని పోస్టల్ ఓట్లు నమోదయ్యాయి అనే అంశంపై ప్రతిరోజూ నివేదిక అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ తరలించేందుకు అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని, ముందస్తుగా రూట్ పరిశీలించాలని, పట్టణ ప్రాంతాలలో ఇరుకు సందులలో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయా అక్కడికి వాహనం వెళ్లేందుకు వీలు ఉంటుందా ముందుగానే పరిశీలించుకోవాలని పేర్కొన్నారు.పోలింగ్ సమయంలో ఎన్నికల ఏజెంట్లకు సెల్ ఫోన్ అనుమతి ఉండదని, పోలింగ్ కేంద్రం వద్ద ఏజెంట్లు ఓటర్లతో సంభాషించ డానికి వీలులేదని, దీనిపై పోలింగ్ సిబ్బందికి తగిన సమాచారం ఆదేశాలు జారీచేయాలని ఎన్నికల పరిశీలకులు సూచించారు.పోలింగ్ సమయంలో ఒకే చోట అధికంగా ప్రజలు గుమీగూడకుండా జాగ్రత్త వహించాలని, ఎన్నికల ప్రచార సమయంలో వివిధ రాజకీయ పార్టీల స్టార్ క్యాంపైనర్లు పర్యటించే సమయంలో వీడియో బృందాలతో పాటు అధికారులు తప్పనిసరిగా వెళ్లాలని, ప్రచారంలో ఏదైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని అన్నారు.ఓటరు జాబితా దగ్గరి నుంచి కౌంటింగ్ ముగిసే వరకు ప్రతి అంశంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మొత్తం 15 లక్షల 92 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ రేపటి నుంచి ప్రారంభిస్తామని, పట్టణ ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క ఓటర్కు ఓటర్ స్లిప్పు అందేలా ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు.వేసవిలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పిస్తున్నామని, ఓటర్ క్యూలైన్ల వద్ద నీడ ఉండే విధంగా టెంట్లు, క్యూలైన్ల వద్ద చల్లని మంచినీరు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తున్నామని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశామని, బ్యాంకార్లతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకులలో జరిగే అనుమానాస్పద లావాదేవీల వివరాలు సేకరిస్తున్నామని అన్నారు.పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన మేర ఈవీఎం యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, మొదటి దశ ర్యాండమైజేషన్ తర్వాత అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఈవీఎం యంత్రాలను తరలించి స్ట్రాంగ్ రూం లలో భద్ర పర్చామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా అవసరమైన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలను సిద్ధం చేయనున్నట్లు అన్నారు.పోలింగ్ లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొని పోలింగ్ శాతం పెరిగే దిశగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి విద్యా సంస్థలో ఓటరు లీడర్స్ క్లబ్ లను ఏర్పాటు చేశామని, ఓటరు అవగాహనపై కళాశాలలో వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో డిసిపి మంచిర్యాల, డిసిపి పెద్దపల్లి చేతన, పెద్దపల్లి అదనపు కలెక్టర్లు జే.అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్, జగిత్యాల, మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ లు, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, హనుమా నాయక్, ఏసిపి లు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం - అవగాహన ర్యాలిని ప్రారంబించిన

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** ప్రపంచ మలేరియా దినోత్సవములో బాగంగా మలేరియా అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని డా. కె. ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి,ఈ కార్యక్రమమును ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి మొదలుకొని పుర వీధుల గుండా నిర్వహించారు.ఈ సందర్బంగా డా. కె. ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ 2030 వరకు మలేరియాను నిర్మూలించాలని ప్రభుత్వం లక్ష్యం, కావున వివిధ ప్రభుత్వ శాఖలను మరియు ప్రజలను భాగసౌమ్యం చేస్తూ వివిధ కార్యాక్రమముల ద్వారా ప్రజలలో మలేరియా వ్యాధిని ఆరికట్టుటకు, దోమల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమమును ముందుకు తీసుకేళు న్నామని అన్నారు.ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పంచాయితి సిబ్బంది సమిష్టిగా ప్రజలు ప్రతి మంగళవారం మరియు ఎండ తీవ్రత 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉన్నందున వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన జిల్లాలో ఎండలు మండుతున్నవి కావున ప్రజలు ఎండలో తిరగకూడదని అత్యవసరపరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నం 12.00 గంటల నుండి 03.00 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలను ఉద్దేశించి డా. కె. ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి,పెద్దపల్లి సూచించారు.అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు మూడు లీటర్ల నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చును అని అన్నారు

# గాయత్రి జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ 2024

## ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించారు



**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనం సాక్షి) :** ఇంటర్మీడియట్ 2024, ఫలితాలలో గాయత్రి జూనియర్ కళాశాల (పెద్ద పల్లి) విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి మెరుగైన ఫలితాలను సాధించారు.ఈ ఫలితాలలో మొదటి సంవత్సరం విద్యార్థిని కీసర స్పందన బైపిసి విభాగంలో రాష్ట్రస్థాయి మార్కులతో(435/440) ప్రతిభను చాటింది,మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో బొద్దుల అజయ్ (457/470) , బైరి హ్రిద్య (453/470) మరియు సిఈసి విభాగంలో ఆయేషా అల్మాస్ (439/500),ద్వితీయ సంవత్సరం సిఈసి విభాగంలో రాహుల్ రావు (967/1000),బైపిసి విభాగంలో ఈద లక్ష్మిప్రసన్న (938/1000) మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# ఇంటర్ ఫలితాలలో సబితా ఆశ్రమం విద్యార్థులు

## ఉత్తమ ఫలితాలు



**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** ఇంటర్ పరీక్షల ఫలితాల్లో విజయం సాధించిన రామగుండం తబిత ఆశ్రమం విద్యారు ్ధలను జిల్లా కలెక్టర్ ముజేమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ తో కలిసి గురువారం సమికృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్ర మంలో డి.సి.పి.ఓ.కమలాకర్, పి.ఓ.ఐ.సి.జితేందర్, పి.ఓ.ఎన్.ఐ.సి కనకరాజు, బి.ఆర్.బి. సుగుణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో

## పాల్గొన్న ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు



**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** జూలపల్లి మండలం పెద్దపూర్ గ్రామ పరిధిలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు మరియు జాతర సందర్భంగా నిర్వహి ంచిన రథోత్సవం కార్యక్రమంలో పెద్దపల్లి శాసన సభ్యులు, టీపీసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు తో,మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహ యాదవ్.

# బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్

## అట్టహాసంగా నామినేషన్ దాఖలు

### భారీగా తరలివచ్చిన బిజెపి శ్రేణులు

### జిల్లాకేంద్రంలో కదంతొక్కిన కమలనాథులు

### రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రం సమర్పణ



**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** ప్రత్యర్థు లను ధైర్యంగా ఎదుర్కోలేక డబ్బుందనే అహ ంకారంతో విర్రవీగుతున్న కుఠిల రాజకీయ నాయకులను తిరస్కరించాలని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ ప్రజలకు పిలుపుని చ్చా రు. నామినేషన్ల దాఖలుకు ఆఖరు రోజైన గురువారం శ్రీనివాస్ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ చేపట్టి అనంతరం జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖానుకి నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఒకే ఇంట్లో మూడు పదవులను కాంగ్రెస్ పార్టీ కేటాయించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తనపై అసత్య కథనాలను, అబద్దాలను ప్రచారం చేస్తున్న వారి భరతం పడతానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు.చట్టాలను రూపొందించిందని విమర్శించారు. కులం, మతం పేరుతో విభజన రాజకీయాలకు పాలపడ్డ కాంగ్రెస్ పార్టీని అందుకే దేశ ప్రజలు తిరస్కరించి నరేంద్రమోదీకి పట్టం కట్టారని తెలిపారు.

# సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ప్రారంభించిన సీపీ

**సోషల్ మీడియాలో పోస్టులపై కమీషనరేట్ పోలీసుల నిఘా**

**రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే జైలుకే: పోలీస్ కమీషనర్ శ్రీనివాస్**

**గోదావరిఖని, ఏప్రిల్ 25, (జనంసాక్షి) :** సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్‌లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ 'సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్' పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇతర సోషల్ మీడియా వేదికగా కొందరు వివిధ రాజకీయ నేతలను టార్గెట్‌గా చేసుకుని కొందరు, ఓ మతాన్ని లేదా మతానికి సంబంధించిన ప్రముఖుల్ని టార్గెట్‌గా చేసుకుని మరికొందరు పోస్టులు పెడుతున్నారు. ఓ వర్గాన్ని కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుందంటున్నారు. అలాంటి వారికి జైలు శిక్ష, జరిమానాతోపాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా..సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు, వచ్చిన పోస్టులను ఫార్వర్డ్ చేసేముందు అవి నిజమా కాదా అని ఒకసారి ఆలోచించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. 24/7 నిరంతరం సోషల్ మీడియా పోస్ట్‌లపై నిరంతరం నిఘా ఉంటుంది. మత ఘర్షణల కలిగేలాగా, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా, సోషల్ మీడియాలో మతాలను, కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ గాని , లేనిపోని అబద్ధపు పుకార్లను సృష్టించి ఎవరైనా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుంది. కొందరు ఐపీ అడ్రస్‌లు మార్చి ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి వారిని వదలిపెట్టం అని సిపి హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకరమైన, చట్టవిరుద్ధమైన పోస్టులు పెట్టేవారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000 ప్రకారం చర్యలు తప్పవని సిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఇన్‌స్పెక్టర్ రాజమణి, సిబ్బంది పాల్గొన్నారు.



# పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్

**రూ.2.51లక్షల నగదు స్వాధీనం**

**7 మొబైల్స్, 4 బైక్‌లు, 1 ఫోర్‌వీలర్ పట్టుకున్న వైనం**



**గోదావరిఖని, ఏప్రిల్ 25, (జనంసాక్షి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ జ్యోతినగర్ లోని ఓ లాడ్జ్‌లో డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్న ఏడుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ,సిబ్బందితో లాడ్జి పైన రైడ్ చేయగా 7 గురు వ్యక్తులు రూ. 2,51,130 నగదు, 7 మొబైల్స్, 4 బైక్‌లను,01 ఫోర్ వీలర్ పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు, ద్విచక్ర వాహనాలు పేకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. నిందితుల వివరాలు పవర్‌హౌస్‌కాలనీ, సివిల్ డిపార్ట్‌మెంటు ఉద్యోగి దాసరి మల్లేష్, గోదావరిఖని అడ్డగుంటపల్లికి చెందిన పెట్టం జంపయ్య, మల్కాపూర్, ఎన్టీపీసీకి చెందిన కంచరపు వెంకట్‌రావు, జనగామ గ్రామానికి చెందిన సింగరేణి ఉద్యోగి సాయి వెంకటేష్, గాంధీనగర్‌కు చెందిన సింగరేణి ఉద్యోగి పూస వెంకన్న, గోదావరిఖని, పవర్‌హౌస్‌కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి తవటం రమేష్, గోదావరిఖని హనుమాన్‌నగర్‌కు చెందిన భీమేల్లి శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నామని టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు.

# జనరల్ ఎలక్షన్ అబ్జర్వర్‌లను మర్యాద పూర్వకంగా కలిసిన సీపీ



**గోదావరిఖని, ఏప్రిల్ 25, (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ జనరల్ ఎలక్షన్ అబ్జర్వర్ సాధారణ పరిశీలకుడు రవీష్ గుప్తా పోలీసు పరిశీలకుడు,మనీష్ చౌదరి, వ్యయ పరిశీలకుడు, సమీర్ నైరంతర్యాను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసారు. అనంతరం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనరల్ ఎలక్షన్ అబ్జర్వర్, పోలీస్ అబ్జర్వర్, ఎక్సపెన్డిచర్ అబ్జర్వర్ ల రివ్యూ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ ప్రక్రియ, ఎన్నికల ముందు రోజు ఎన్నికల రోజు, తరువాత, కౌంటింగ్ రోజు, స్ట్రాంగ్ రూమ్ కేంద్రం వద్ద బందోబస్తు, కౌంటింగ్ సెంటర్స్ భద్రత ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అబ్జర్వర్‌కు వివరించడం జరిగింది. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఫ్రీ అండ్ ఫెయిర్ పద్ధతిలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛ గా వినియోగించుకొనే విధంగా, ఎలాంటి అవాంఛానియ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, డబ్బు, మద్యం, గంజాయి, ప్రలోబాలకు గురిచేసే ఎలాంటి వస్తువులు అక్రమ రవాణా చేయకుండా ముందస్తు చర్యలలో భాగంగా చెక్ పోస్ట్‌ల ఏర్పాటు చేసి అక్రమంగా తరలిస్తున్నటువంటి డబ్బు, మద్యం, ఇతర నగదు, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ట్రబుల్ మాంగర్స్‌ను బైండోవర్, రౌడీషీటర్స్‌కు కౌన్సిలింగ్ చేయడం జరిగిందని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ పోలీసులతో కూబింగ్ ఆపరేషన్‌లు, ఏరియా డామినేషన్, ప్రాణహిత సరిహద్దు ప్రాంతం, మరియు ఫెర్రి పాయింట్స్ ప్రాంతాలలో డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహణ, సరిహద్దు రాష్ట్ర, జిల్లాల పోలీస్ అధికారుకులతో సమన్వయ సమావేశం ల నిర్వహణ, గ్రామాలలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహణ, ఆర్‌ఓఆర్, కల్వర్ట్ చెకింగ్స్, ఆకస్మిక వాహన తనిఖీలు, కళా బృందం వారిచే ప్రజలకు ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించడం, పోలీసు ఎప్పుడు మీ బతుకు కోసమే ఉందని భరోసా కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని వారికి వివరించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గ్రామాలలో, పట్టణాల్లో కేంద్ర సాయుధబలగాలు, జిల్లా పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని అబ్జార్వర్స్‌కు తెలిపారు.

# ఎంపీ అభ్యర్థి కార్నర్ మీటింగ్ కు

**ఎంపీపీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు దూరం**

**ఎడపల్లి మండల గులాబీ పార్టీలో ముసలం మండల పార్టీ అధ్యక్షుడ్ని మార్చాలని డిమాండ్**

**ఎడపల్లి, ఏప్రిల్ 25 ( జనంసాక్షి ) :** అసలే గులాబీ పార్టీకి గడ్డుకాలం నడుస్తుంది... నియోజకవర్గంలోని ఏదో ఒక గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీకి గులాబీ పార్టీ నాయకులు క్యూ కడుతున్న విషయం తెలిసిందే. అయితే ఇంత జరుగుతున్నా కొంతమంది గులాబీ పార్టీ నాయకులు అనుసరిస్తున్న తీరుతో పార్టీ క్యాడర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోవడంతో పాటు స్తబ్దంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఎంపీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసుకుని ఎలాగైనా అత్యధిక సీట్లు సాధించి ప్రజల గుండెల్లో మళ్లీ పట్టం కట్టుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక వ్యూహంతో అభ్యర్థులను ఎంపిక చేసిన విషయం ప్రతీ ఒక్కరికి తెలిసిందే. ఈ క్రమంలో మండల పార్టీ బాధ్యులు పార్టీ కార్యకర్తలను ఏకతాటిపై తీసుకొని వచ్చి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే విధంగా కష్టపడాల్సిన సమయం ఇది. అయితే కొంతమంది ఒంటెద్దు పోకడలతో ఎడపల్లి మండలంలో టిఆర్ఎస్ పార్టీ మరి అధ్వానంగా మారడంతో పాటు పార్టీ కార్యకర్తలకు మనోధైర్యంనాయకులు మాజీ ఎమ్మెల్యే షకీల్ కు మొరపెట్టుకున్నట్లు సమాచారం. ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ విజయానికి కృషి చేస్తామని అయితే సదరు మండల నాయకుడు వివరిస్తున్న తీరుతోనే తాము విభేదిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు వివరించారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే షకీల్ చొరవ తీసుకొని మండల పార్టీ అధ్యక్షుడిని తొలగించి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని ఎంపీపీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు డిమాండ్ మండలంలో మునిగిపోయిన నౌకగా మారే ప్రమాదం ఉందనేది మాత్రం నిజం.

# భవిష్యత్తు తరాల బాగుకోసం మొదటి అడుగు

**బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశీస్సులతో నామినేషన్ దాఖలు**



**గోదావరిఖని, ఏప్రిల్ 25, (జనంసాక్షి) :** భవిష్యత్తు తరాల భావి భారత పౌరులకు బాగుకోసం నేను మొదటి అడుగు వేస్తున్నానని... పెద్దపల్లి ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థి మేకల తిరుమల మాదిగ అన్నారు. గురువారం పెద్ద పెల్లి బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని కాంక్షిస్తూ నేను పయనం చేస్తానని వారు పేర్కొన్నారు. తన ఊపిరి ఉన్నంతవరకు మాదిగ జాతి గౌరవాన్ని కాపాడేందుకే ప్రయత్నం చేస్తానని వారు పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్లో ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు గెలుపొందిన ఏ నాయకుడు కూడా పెద్దపల్లి పార్లమెంటుపై దృష్టి సారించలేదన్నారు. గత 40 ఏళ్లుగా ఇక్కడ సంపాదించుకొని గొప్పవారు అయ్యారే తప్పితే ఇక్కడి ప్రజల కోసం ఏమి చేసింది లేదని వారు అన్నారు. నిన్న మొన్నటిదాకా పెద్దపల్లి పార్లమెంట్లో ఎంపీగా ఎవరు ఉన్నారో కూడా జనాలకు తెలియకుండా పోయిందంటే దీనికంటే ఆశ్చర్యం లేదని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా వలసవాదులే ఎక్కువగా ఇక్కడ ఎంపీగా ఉండడం పరిపాటిగా మారిందని దానిని స్థానికులమే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీల కోసం జెండాలు మోస్తాం వారి గెలుపు కోసం అన్ని భరిస్తాం కానీ గెలిచాక మనల్ని మర్చిపోతారు. ఇదే పెద్ద పెల్లి పార్లమెంటు పరిధిలో జరుగుతుందని వారు తెలిపారు. గెలుపొందిన నాయకులు వ్యాపారాల పేరుతో పట్నంలో బాగా వేస్తారే తప్పితే ఏ ఒక్కరికి సాయం చేసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి చెక్కు అందజేత



**ఆర్మూర్, ఏప్రిల్ 25 ( జనంసాక్షి):** ఆర్మూర్ నియోజకవర్గంలో నందిపేట్ మండలం దత్తాపూర్ గ్రామానికి చెందిన యం.గంగాధర్ ఆరోగ్యం చెడిపోయి హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధిత కుటుంబ సభ్యులు కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డిని సంప్రదించగా తక్షణమే వైద్య సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల పదివేల రూపాయల ఎల్‌ఓసిని వారికి అందించేలా కృషి చేశారు. అడిగిన వెంటనే తక్షణమే స్పందించిన వినయ్ రెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.